# అర్వింద్.. ఆరోపణలు మానుకో..

- దమ్ముంటే డబుల్ బెడ్రూం ఇండ్ల పంపిణీలో అవినీతి జరిగిందని నిరూపించాలి
- ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుపై అనుచిత వ్యాఖ్యలపై నాయకుల మండిపాటు
- ప్రెస్‌మీట్‌లో బీఆర్‌ఎస్ నాయకులు



కోరుట్ల : బీఆర్‌ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న నాయకులు

కోరుట్ల, అక్టోబర్ 30: ఎంపీ ధర్మపురి అర్వింద్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బీఆర్‌ఎస్ నాయకులు మండిపడ్డారు. సోమవారం పట్టణంలోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ, ఎంపీ అర్వింద్ కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుపై చేసిన ఆరోపణలు రుజువు చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్రూం ఇండ్లలో అక్రమాలకు తావు లేదని, కలెక్టర్ కార్యాలయం నుంచి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి డ్రా పద్ధతిన అధికారుల సమక్షంలో ఇండ్ల కేటాయింపు జరిగిందని గుర్తు చేశారు. దళిత బంధు కేటాయింపులో కూడా అక్రమాలు జరుగలేదని స్పష్టం చేశారు. ఇందులో ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు ప్రమేయం లేదన్నారు. డబుల్ బెడ్రూం ఇండ్ల కోసం లంచం లంచం డిమాండ్ చేసినట్లు నిరూపిస్తే తాము రాజకీయ సన్యాసం తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆరోపణలు రుజువు చేయకపోతే అర్వింద్ రాజకీయాల నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కోరుట్లలో 15 ఏళ్లుగా సామరస్యపూర్వక వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరుగుతున్నాయన్నారు. ఎంపీ అర్వింద్ రెచ్చగొట్టే వ్యాఖ్యాలు చేస్తూ ప్రశాంతతకు భంగం కలిగిస్తున్నారని విమర్శించారు. ఎంపీగా నాలుగేళ్లు పదవి అనుభవించి కోరుట్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలన్నారు. ఎన్నికల్లో అభివృద్ధి చేసిన విషయాలు ప్రస్తావిస్తూ ప్రజల నుంచి ఓట్లు అడగాలని, ప్రజలను తప్పుదోవ పట్టించే రీతిలో ఎదుటివారిపై నిందలు మోపడం సరికాదన్నారు. ఎమ్మెల్యేపై మరోమారు నిరాధార ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. సమావేశంలో రైతు బంధు సమితి జిల్లా కన్వీనర్ చీటి వెంకట్రావు, మున్సిపల్ ఉపాధ్యక్షుడు గడ్డమీది పవన్, ఎంపీపీ తోట నారాయణ, బీఆర్‌ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, ప్రధాన కార్యదర్శి గుడ్ల మనోహర్, జిల్లా సర్పంచుల ఫోరం గౌరవాధ్యక్షుడు దారిశెట్టి రాజేశ్, కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై అధికారులకు శిక్షణ

కోరుట్ల, అక్టోబర్ 30: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సోమవారం ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కోరుట్ల ఆర్డీవో రాజేశ్వర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఇక్కడ డిస్ట్రిక్ట్ లెవల్ మాస్టర్ ట్రైనర్ గంగుల సంతోష్ కుమార్, మాస్టర్ శిక్షకులు నల్ల శంకర్, అందె శివప్రసాద్, లింబగిరి స్వామి, చిన్నయ్య, నవీన్, కోరుట్ల, మెట్‌పల్లి తహసీల్దార్ కిషన్, పీవో, ఏపీవోలు ఉన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన గౌడ సంఘం సభ్యులు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 30: మెట్లచిట్టాపూర్ గ్రామానికి చెందిన గౌడ సంఘ సభ్యులు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. మెట్‌పల్లిలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తమ సంఘ సభ్యుల ఓట్లన్నీ బీఆర్‌ఎస్‌కే వేస్తామంటూ గౌడ సంఘ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. కార్యక్రమంలో మెట్లచిట్టాపూర్ సర్పంచ్ బద్దం శేఖర్‌రెడ్డి, చిలివేరి లింగంగౌడ్, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఖోఖో పోటీలకు లిటిల్ జీనియస్ విద్యార్థి

కోరుట్ల, అక్టోబర్ 30: పట్టణంలోని లిటిల్ జీనియస్ హైస్కూల్ విద్యార్థి కొరవేణి విఘ్నేశ్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికయ్యాడు. ఇటీవల కరీంనగర్ జిల్లా కేంద్రంలో జరిగిన అండర్–14 విభాగంలో ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపిన విఘ్నేశ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించాడు. ప్రతిభ చూపిన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రిన్సిపాళ్లు రాధాకృష్ణ, వినోద, డైరెక్టర్ రాజు, పీఈటీలు మహేశ్, గంగాధర్ అభినందించారు.



మెట్‌పల్లి రూరల్ : మేడిపల్లిలో తీర్మాన కాపీని అందిస్తున్న నాయకులు



మెట్‌పల్లి : ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతున్న సంజయ్ కల్వకుంట్ల

# అభివృద్ధి, సంక్షేమమే బీఆర్‌ఎస్ బలం

- కోరుట్ల ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- బీఆర్‌ఎస్ మండల బూత్‌స్థాయి ముఖ్య నాయకుల సమావేశం
- హాజరైన ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 30: గత పదేళ్లలో చేపట్టిన అభివృద్ధి పనులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే బీఆర్‌ఎస్‌కు గెలుపునకు కొండంత బలమని కోరుట్ల ఎమ్మెల్యే బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. వెల్లుల్ల శివారులో గల వీఆర్‌ఎం గార్డెన్స్‌లో సోమవారం జరిగిన బీఆర్‌ఎస్ మండల బూత్‌స్థాయి ముఖ్య నాయకుల సమావేశానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకాగా, సంజయ్ పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరాయన్నారు. సంక్షేమ పథకాలే అస్త్రాలుగా ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి బీఆర్‌ఎస్ విజయానికి దోహదపడాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థి అర్వింద్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే తన పేరును సైతం ప్రస్తావించడం లేదన్నారు. ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, తన కుమారుడు సంజయ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, సీఎం కేసీఆర్‌కు కోరుట్ల సీటును బహుమతిగా అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మారు సాయిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం రాజారెడ్డి, రైతు బంధు సమతి మండలాధ్యక్షుడు గడ్డం రాంరెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మండలంలో ప్రచార జోరు

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 30: మెట్‌పల్లి మండలం మేడిపల్లి, రాజేశ్వర్‌రావుపేట, చెర్లకొండాపూర్, సత్తక్కపల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత పదేళ్లలో సీఎం కేసీఆర్ నా యకత్వంలోని ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించి ఓటు అభ్యర్థించారు. మేడిపల్లి గ్రామంలో మూడు అంబేద్కర్ సంఘాలైన మాల–1, మాల– 2, మాదిగ సంఘాలతో పాటు గౌడ, మైనార్టీ సంఘాల సభ్యులు సంజయ్‌కే తమ మద్దతంటూ ఏకగ్రీవంగా తీర్మానాలు చేశాయి. ఈమేరకు తీర్మాన కాపీలను సంజయ్‌కు అందజేశారు. ఆయా గ్రామాల్లో మహిళలు బీఆర్‌ఎస్ అభ్యర్థికి సాదర స్వాగతం పలుకుతూ ఆశీర్వదించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు పీసు తిరుపతిరెడ్డి, కాట శ్రీధర్, పటేరి సత్యనారాయణ, ఆరెళ్ల లక్ష్మి, ఎంపీపీ మారు సాయిరెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు నోముల గంగాధర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు నల్ల తిరుపతిరెడ్డి, నాయకులు ఆరెళ్ల రాజాగౌడ్ పాల్గొన్నారు.

# సంజయ్‌ను గెలిపించండి

**బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం.. కారు గుర్తుకు ఓటెయ్యాలని విన్నపం**



కోరుట్ల : మహిళను ఓటు అభ్యర్థిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్, ప్రజా ప్రతినిదులు

కోరుట్ల, అక్టోబర్ 30: పట్టణంలోని 12వ వార్డులో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నం లావణ్య ఆధ్వర్యంలో మహిళా ప్రజాప్రతినిధులు బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. మళ్లీ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని, కారు గుర్తుకు ఓటు వేసి కోరుట్ల నియోజకవర్గ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ వైస్ ఎంపీపీ చీటి స్వరూప, మహిళా కౌన్సిలర్లు పుప్పాల ఉమాదేవి, యాటం పద్మ, బలిజ పద్మ, బట్టు రాధిక, కో ఆప్షన్ సభ్యురాలు రెంజర్ల కల్యాణి, బీఆర్‌ఎస్ మహిళా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30: డాక్టర్ సంజయ్ కల్వకుంట్లను భారీ మెజార్టీతో గెలిపించాలని ఫకీర్ కొండాపూర్‌లో ఎంపీపీ జాజాల భీమేశ్వరి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని, అలాగే కోరుట్ల నియోజకవర్గంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించి భారీ మెజార్టీని అందించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు గుంటి లక్ష్మి, సంగం సాగర్, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లాల దశరత్‌రెడ్డి, నాయకులు జగన్‌రావు, కొంతం రమేశ్, మామిడి సురేశ్ రెడ్డి, నర్సయ్య, దేశెట్టి జీవన్, మహేశ్, ఆనంద్, గుంటి దేవయ్య, శ్రీనివాస్, గంగాధర్ పాల్గొన్నారు.



ఇబ్రహీంపట్నం : ఫకీర్ కొండాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ, మండల నాయకులు

## గోపా కార్యవర్గం ఎన్నిక

మారుతీనగర్, అక్టోబర్ 30: గోపా రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు అమరగాని శ్రీనివాస్‌గౌడ్, బత్తిని సత్యనారాయణగౌడ్, దుర్గం రవీందర్‌గౌడ్, గుర్రపు సత్యనారాయణగౌడ్, గుమ్మడి రాజేశ్వర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆ సంఘం మెట్‌పల్లి మండలాధ్యక్షుడిగా సుద్దాల రాజేశ్వర్‌గౌడ్‌ను సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా గుండవేని ప్రణయ్ గౌడ్, గుగ్గిల్ల నర్సాగౌడ్, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి అరుణ్‌గౌడ్, కోశాధికారిగా మోత్కూరి రవీందర్‌గౌడ్, కార్యనిర్వాహణ కార్యదర్శిగా జుంగుల వెంకటేశ్‌గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా పోతుగంటి విక్రమ్‌గౌడ్, ఎనుగందుల ప్రసన్నగౌడ్, కార్యవర్గ సభ్యులుగా సుద్దాల భానుప్రసాద్, మాదస్తు అనూష, మామిడిపెల్లి రమేశ్, పుల్లూరి కృష్ణవేణి, చెర్లపెల్లి అభినవ్‌గౌడ్, గౌరవ సలహాదారులుగా బత్తిని జగదీశ్వర్‌గౌడ్, కోటగిరి నర్సయ్య గౌడ్, పుల్ల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని శాలువాలతో సన్మానించారు. వీరి ఎన్నికపై పలువురు ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అంబటి రాజయ్యగౌడ్, దుర్గం శ్రీనివాస్‌గౌడ్, రాగుల స్వప్నాగౌడ్, బాలసాని సత్తయ్యగౌడ్, సదాశివ్‌గౌడ్, పోతుగంటి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్ వైద్య శిబిరానికి స్పందన

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 30: గోదూరు గ్రామంలో లయన్స్ క్లబ్ శ్రీ మిత్ర వారి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన సౌజన్యంతో సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా రేకుర్తి కంటి వైద్యుడు షమీ ఆధ్వర్యంలో 118 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 58 మందిని ఆపరేషన్ కోసం కరీంనగర్ రేకుర్తి దవాఖానకు రెఫర్ చేశారు. మొదటి విడుతగా 30 మందిని, రెండో విడుతగా 28 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నోముల రంజిత్‌రెడ్డి తెలిపారు. మిగితా వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, సర్పంచ్ సోమ ప్రభాకర్, లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ శివ, సెక్రటరీ రాజశేఖర్‌యాదవ్, నాంపల్లి రమేశ్, గడ్డం శేఖర్, బోనగిరి భూమేశ్, గూడూరి శ్రీకాంత్, నల్ల తిరుపతిరెడ్డి ఉన్నారు.

## సంగెంలో వైద్య శిబిరం ఏర్పాటు

కోరుట్ల, అక్టోబర్ 30: సంగెం గ్రామంలో సోమవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్య శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్ పరిశీలించారు. ఇక్కడ ప్రభుత్వ వైద్యురాలు షమీనా తబుస్సుమ్, సూపర్‌వైజర్ ధనుంజయ్, ఆశ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు చీటి వెంకట్రావు, సర్పంచ్ చెప్యాల నర్సయ్య, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు సుధవేణి భూమయ్య, ఉప సర్పంచ్ సాగరిక శంకర్, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.